# అన్నింటా మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు

## ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలకు సర్కారు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వం, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అన్ని సంస్థల ప్రత్యక్ష నియమాకాల్లో (పురుషులు, మహిళలు ఇద్దరూ అర్హమైన పోస్టులు) మహిళలకు 33.33 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓసీ, బీసీల్లోని అన్ని గ్రూపులు, ఎస్సీ, ఎస్టీ, శారీరక దివ్యాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారుల విభాగాలన్నింటిలో దీన్ని అమలు చేయాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు మార్గ నిర్దేశాల ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నడిచే అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు తప్పనిసరిగా ఈ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపింది. ఈ నిబంధనలు అతిక్రమించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.